అద్భుతమైన చికిత్స
దురభ్యాసాలకులోనై ధాతునష్టం పొంది, దాంపత్యసౌఖ్యంకోసం బెంగపడేవారు 15 రోజుల్లోపునుండి సంప్రదించండి.
డా॥ ఎం. పూర్ణచంద్రరావు
గాంధీనగర్ సికింద్రాబాద్

స్థాపితము 1926 అక్టోబరు నెం. ఏ- 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి 16 సంచిక 97 హైద్రాబాద్ 14-4-1963 ఆదివారము 4 పేజీలు 7 నయాపైసలు

సరికొత్త నమూనాలు వచ్చినవి
వె - రె - లి - న్
షర్టులు మరియు బుష్‌షర్టులు
దర్శించండి:
పాటిల్ డ్రెసెస్
సుల్తాన్‌బజార్, హైద్రాబాద్ — (ఫోన్: 41853)

పాలనాయంత్రం బాగుపడనిదే ఆదర్శాలు ఫలించవు



సంగారెడ్డి రైతులకు రు.9 లక్షల నష్టపరిహార పత్రాలు

మంజీరా పథకం క్రింద ముంపు పాలయ్యే భూములకు నష్ట పరిహారంలో సగం మొత్తం మేరకు కొనుగోలు

సంగారెడ్డి, ఏప్రిల్ 13

మంజీరా పథకంవల్ల ముంపుపాలయ్యే భూములకు చెందిన 500 మంది పైచిలుకు రైతులు బాధపడు 9 లక్షలు విలువ గల జాతీయ రక్షణ పత్రాలను కొన్నారు. వారి భూములకు నష్టపరిహారంగా రావలసి ఉన్న వెయ్యి రూపాయల్లో సగం మొత్తానికి ఈ రక్షణ పత్రాలను ఇచ్చారు.

సంగారెడ్డిలో ఒక బహిరంగ సమావేశమందు నిన్న ఈ రక్షణ పత్రాలను రైతులకు రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అందజేశారు. రక్షణ పత్రాల విలువ పోను మిగిలిన నష్టపరిహారపు మొత్తాన్ని డబ్బురూపములో రైతులకు ఇస్తారు. రైతులకు ఇవ్వబడిన రక్షణ పత్రాలపై 4 న్నర శాతం వడ్డీ ఉంటుంది. వాటిని ఏడాది తర్వాత రైతులు ధనముగా మార్చుకోవచ్చు.

ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షత వహించారు, మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి, శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. రాగారెడ్డి ప్రసంగించారు.

మంజీరా నీటి సరఫరా పథకము వల్ల రామచంద్రాపురం భారీవిద్యుత్ సరఫరాశాల కర్మాగారం, హైదరాబాదుకు, పటాన్‌చెరు పారిశ్రామిక క్షేత్ర ప్రాంతానికి, హైదరాబాద్ నగరానికి మంచి నీటి పథకాలు లభిస్తాయి.

మెదక్ జిల్లాలో జాతీయ రక్షణ నిధికి 18 లక్షలు వసూలు చేయబడింది. జిల్లాలో సారవంతమైన భూములువని లక్షల ఎకరాలవరకూ ఉన్నాయని వాటికి నీటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు కోరారు.

సివిల్ రక్షణ అతిముఖ్యం స్వచ్ఛంద పథకాలలో చేరండి

బాండుంగు రైలు ప్రమాదం

మృతుల సంఖ్య 87

జకార్తా, ఏప్రిల్ 13

బాండుంగ్ సమీపాన గురువారం నాడు జరిగిన రైలు ప్రమాదములో మృతుల సంఖ్య 87కు, గాయపడిన వారి సంఖ్య 128కు పెరిగింది.

ఇంగ్లీషు బిల్లుపై లోక సభలో రభస

సోషలిస్టు జనసంఘ సభ్యులిద్దరి గెంటివేత; మొత్తం ముగ్గురి బహిష్కరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

లోకసభా కార్యక్రమాలను గందరగోళపరిచి స్పీకర్ ఉత్తర్వులను ఉల్లంఘించిన సోషలిస్టు ఎం. పి. శ్రీ మణిరాం బాగ్రి, జనసంఘ ఎం. పి. స్వామి రామేశ్వరానంద్‌లను నేడు మార్షల్ ఆయన దళమూ బలవంతాన లైటికి మోసుకొనిపోవలసి వచ్చింది. 1965 తర్వాత కూడా ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగగలందులకు హోం మంత్రి శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి ప్రవేశపెట్టిన బిల్లును పై ఇరువురూ ప్రతిఘటించి రభసచేశారు.

ఆ పక్షుల వైఖరివల్ల చర్యతీసుకుంటూ స్పీకర్ శ్రీ బాగ్రిని వారం దినాలపాటు, స్వామి రామేశ్వరానందను సెషన్ పూర్తయ్యేవరకు బహిష్కరించారు. మరో జనసంఘ సభ్యుడు శ్రీ హుకుంచంద్ కచ్వాయను కూడా సెషన్ పూర్తయ్యేవరకు బహిష్కరించారు.

పార్లమెంటు భవనం చెలువలు దాటి లాంజులోనికి రోహియా జాయక్ వారు పోస్టు పట్టణం పరిసరం. హిందూ మహాసభ, ఆర్య సమాజ్ సభ్యులు 500 మంది ఇంగ్లీషు బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

లోకసభలో రభస అనంతరం సోషలిస్టులు, జనసంఘంవారు, కొందరు స్వతంత్రులు వాకౌట్ జరిపారు. స్పీకర్ శ్రీ లాల్ బహాదర్ శాస్త్రిని ఇంగ్లీషు బిల్లు ప్రతిపాదించాల్సిందిగా పిలిచిన వెంటనే రభస ప్రారంభమైంది. స్పీకర్ ఎన్నిసార్లు హెచ్చరించినా ఎవరూ విరమించలేదు. దాని పై మార్షల్‌ను పిలిపించి ఇరువురినీ లైటికి పంపించాల్సి వచ్చింది.

తర్నూలులో హోంగార్డు దళాలు

జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 13

కర్నూలు పట్టణములో రెండు దళాలుగా ఏర్పాటయిన హోంగార్డుల దళాలను యీనెల 11న జిల్లా పోలీసు [illegible] జిల్లా కలెక్టర్ శ్రీ గురు [illegible] హిందూ మహాసభ, ఆర్య సమాజ్ సభ్యులు 500 మంది ఇంగ్లీషు బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

లోకసభలో రభస అనంతరం సోషలిస్టులు, జనసంఘంవారు, కొందరు స్వతంత్రులు వాకౌట్ జరిపారు. స్పీకర్ శ్రీ లాల్ బహాదర్ శాస్త్రిని ఇంగ్లీషు బిల్లు ప్రతిపాదించాల్సిందిగా పిలిచిన వెంటనే రభస ప్రారంభమైంది. స్పీకర్ ఎన్నిసార్లు హెచ్చరించినా ఎవరూ విరమించలేదు. దాని పై మార్షల్‌ను పిలిపించి ఇరువురినీ లైటికి పంపించాల్సి వచ్చింది.

అవాంతరపరిస్థితిలో కూడా ప్రభుత్వపు తాబేటి నడకపై శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ విమర్శ

ఆర్థిక రంగంలో ప్రయోగాలు కూడవని హెచ్చరిక

హైద్రాబాదు, ఏప్రిల్ 13

దేశంలో ఏర్పడిఉన్న ప్రస్తుతఅవాంతర పరిస్థితి దృష్ట్యా సామ్యవాదనమూనా సమాజస్థాపనాదర్శంకోసమైనప్పటికీ ఆర్థికవ్యవహారాల్లో ప్రభుత్వం ప్రయోగాలకుపూనుకోరాదని జాతీయ ఉత్పాదక మండలి అధ్యక్షుడు రిజర్వుబ్యాంకు మాజీగవర్నర్ శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ నేడు హెచ్చరించారు.

కేంద్రంతలపెట్టిన సూపర్ లాభాల పన్నుమూలముగా స్టాక్ ఎక్స్‌ఛేంజీలు దెబ్బతిన్నాయని, ఒక అవమ్యుత్పన్నావరణ ప్రబలిందని దేశంలో విదేశీ పెట్టుబడులపై కూడా యీప్రభావం పడవచ్చునని శ్రీ అయ్యంగార్ అన్నారు. ఆదర్శాలను ఆర్థికరంగంలో ప్రయోగించ వలదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నేటికిదయం జాతీయ హాలులో జాతీయరక్షణ వ్యవహారాలకు సంబంధించి పారిశ్రామిక సమీకరణ [illegible] వస్తువుల [illegible] శ్రీ అయ్యంగార్ ప్రారంభించారు. రాష్ట్రగవర్నర్ శ్రీ శ్రీ నగేశ్ అధ్యక్షత వహించారు. నేడు రేపు సాగే యీగోష్ఠిని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంతీయ శాఖవారు ఏర్పాటుచేశారు.

విదేశీద్రవ్యం కొరత, సాంకేతిక నిపుణులకొరత మున్నగు వాటికన్న ప్రభుత్వం పరిష్కరించ వలసినవి చాలాఉన్నాయి. అవసరానికి అనుగుణంగా పరిపాలనా యంత్రాంగం నిర్ధారపరుపడిందా అన్నదిసమస్యముఖ్యం. రక్షణ ఉత్పత్తులకు పరవలసిన పూనికలోదలిచిన ఒక దక్షిణభారత పరిశ్రమను ఐదువేల తరువాత సవరించడిన అంచనాలు పంపాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని మరోపక్షాన ఇంతవరకూ ప్రభుత్వంనుండి ఆదేశాలే అందలేదని శ్రీ అయ్యంగార్ ఉదాహరించారు. అపలు దేశంలోని ఏపరిశ్రమల ద్వారా ఏ మేమి సాధించవచ్చునో తెలిసిన అధికారం లేనేలేదని ఆయన విమర్శించారు. ఏదో దేశానికైతే ఏదో చేద్దామనుకున్నా చెయ్యజాలకపోతున్నవారు దేశములో చాలామంది ఉన్నారని శ్రీ అయ్యంగార్ అన్నారు.

అవాంతర పరిస్థితికదాలని పరిశీలోటా ఆయుధాలు ఉత్పత్తి చేసే లాభంలేదు, వాటిలోపాటు పారోక్ష [illegible] యుద్ధ కాలంలో అమెరికా 8 లక్షల విమానాలను అకటాంకుల్ని నిర్మించుకోగలిగింది; ఇప్పుడు భారతదేశములో అనేక పరిశ్రమలు అనేక వస్తువులదిగుమతి కోసం వేచికూర్చోవలసిన పరిస్థితిఉంది- ఉదాహరణకు 297 టక్కులు వివిధ భాగాల దిగుమతి అరుగక నిర్మాణం పూర్తికాక అలా పడిఉన్నాయని శ్రీ అయ్యంగార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఒక సంస్థకాకి విద్యుదుత్పాదక యంత్రపు ఒకభాగం తెప్పించుకోడానికి విదేశీద్రవ్యం లభించనందున ఉన్నదానికే, "మాపనకలు" చేసి వాడుకోడానికి 60 వేల అర్థు చేయాల్సి వచ్చిందని కూడా ఆయన ఉదాహరించారు.

ఏదైనా మంచిపని జరిపిస్తే ఐదు సంవత్సరాలు పొరబాట్లు జరిగినా ఉరుకుంటామని పోత్సాహమిస్తే అధికారుల ద్వారా చాలాపనులు జరుగుతాయని ఆయన సూచించారు. జటాంతర పరిస్థితిలో కూడా జరుగవలసినపనులు ఆలస్యంగానుతిసుకోవలసినవిర్ణయాలు సాధించేతగాను ఉంటున్నందుకాయన విమర్శించారు. పరిపాలనాయంత్రాంగాన్ని అభివృద్ధిపరిచే తీరున రాష్ట్రీయ వాయకులకు ఉదాహరణ కూడా ఆయన మందలించారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ యీ పరిస్థితుల్లో అధికోత్పత్తి ధరల స్థిరీకరణ ముఖ్యమని పేర్కొన్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల సంస్థ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయ్ స్వాగతోపన్యాసమిచ్చారు.

భాదీ సంఘాల్లో అవినీతి

అక్రమంగా 7 లక్షలకు పైగా గ్రాంట్లు సంపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

అమ్మకపు లోపర్లు సృష్టించి చూపి ఖాదీ గ్రామోద్యోగ బోర్డు అధీనంలోని కొన్ని ఖాదీ సంఘాలు ప్రభుత్వము నుండి గ్రాంట్లు సంపాదించాయని నేడు లోకసభలో మంత్రి శ్రీ కుసూభాయి షా అంగీకరించారు. ఇలా అక్రమంగా ఖాదీ సంఘాలు సంపాదించిన ధనము రు. 7 లక్షల 20 వేలుఉండగా ప్రభుత్వ ఉత్తర్వులపై ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ వారు 5 లక్షల 70 వేలవరకూ తిరిగిరాబట్టారని కూడా ఆయన చెప్పారు.

[illegible]

కర్నూలు, ఏప్రిల్ 13

ఆళ్ళగడ్డ జాగీర్దారు పంచాయతీ సమితి ప్రాంతంలోని 38గ్రామపంచాయతీలలో గత 7 సంవత్సరాలుగా పంచాయతీలు ఏర్పడి నప్పటినుండి పంచాయతీపన్నులు వసూలు కావటం వంటి జమాయిలంతా గతమార్చి 31లో సమితి అధ్యక్షుడు శ్రీ జి. తిమ్మారెడ్డి ఉత్తర్వుల వసూలయింది. ఆ ఉత్తర్వులో దుద్రవరం పంచాయతీ సమితి ప్రాంతములోనే వసూలుచేసి అదర్శసమితిగా పరిగణించబడినది.

బ్యాంకు సిబ్బంది ప్రదర్శనలు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

రాష్ట్రరాజధానిలోని 8వేల మంది బ్యాంకు ఉద్యోగులు ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపుపై 17వ తేదీన ప్రదర్శనలుజరిపి "డిమాండ్సుడే" జరుపనున్నారు.

వినియోగ స్తోమత ప్రకారమే నీటి పంపిణీ జరిగింది

కేంద్ర ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

కృష్ణా గోదావరి పదిజలాల పంపిణీ నిర్ణయం వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ నీరుఅందజేసే ప్రాతిపదికపై గైకొనబడిందని ఒకొక్క కతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగానికి తెచ్చుకోవాలంటే 50 లక్షలమంది కోటి రూపాయల ఖర్చు అవుతాయి. కాబట్టి ఇంకా నీరు కావాలని ఏ రాష్ట్రం అడిగినా ఆయా రాష్ట్రాల వ్యయ స్తోమత దృష్ట్యా సహేతుకం కాదని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విపులపరిచారు.

అయినా ఇప్పటి కేటాయింపుతుది నిర్ణయం కాదని జాగ్రత్తగా పరిశీలించి విలైన ఏ పథకాన్నయినా ఇప్పటికీ పరిశీలించవచ్చునని ప్రతిపాదించవచ్చునని కేంద్ర ప్రతినిధి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం, నాగార్జునసాగర్ మున్నగు ప్రధాన ప్రాజెక్టులకై ఇదివరకే 700 మ. క్యూ. ఘ. అడుగుల నీరివ్వడానికి నిర్ణయమైంది. వాటికై 70 కోట్లు ఖర్చయినది ఇప్పుడు ఆ ప్రాజెక్టులు అవసరము అన్యాయం. అందరకు 800 మ. క్యూ. ఘ. అడుగుల నీరు ఇవ్వజేసినంతే మునుపు ఒప్పుకున్న 700 మ. క్యూ. ఘ. అడుగుల నీరు కలుపుకొని మాత్రమే అని ఆయన తెలిపారు. మైసూరు రాష్ట్రానికి ఎక్కువనీరు కేటాయించినదాన్ని వాడుకోనందుకు పెట్టాల్సిన డబ్బు మైసూరు రాష్ట్రానికి లేదు. పైగా ఇప్పుడు కేటాయించిన నీటితో 1978 వరకూ అన్ని అవసరాలూ తీర్చుకుంటూ పోవచ్చునని ఆయన అన్నారు.

అనలు దేశంలోని అన్ని నదులనూ సమగ్రంగా కలిపివేయగల ఆలోచించవలసి వున్నదని నీటిలోటుగల ప్రాంతానికి అధికంగా నీరు లభించడమే కాక దేశములో పడవల రవాణా సౌకర్యము కూడా అధికమౌతుందని ఆయన పేర్కొన్నారు.

నదీ జలాల సంపత్తి విచారణ సంఘం ఏర్పాటు

కృష్ణా గోదావరి నదుల్లో ఆ నదులు ఏమేరకు జల సంపత్తి ఉన్నదీ స్పష్టముగా పరిశీలించి తేల్చాలని గుల్జారీలాల్ కమిషన్ సూచించిన మేరకు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ ఒక సంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది. గుల్జారీలాల్ కమిషన్ సూచించినట్లే గోదావరినీరు కృష్ణకుమళ్ళిరాదే పథకానికి సంబంధించి యీ సంఘం ప్రాథమిక విచారణలు కూడా నిర్వహించ గలదట.

గుజరాత్‌లో రెయాన్ ఫ్యాక్టరీకి 2.2 కోట్ల అమెరికా ఋణం

వెరవల్ (గుజరాత్), ఏప్రిల్ 18

అమెరికా సహకారంతో యిక్కడ ఏర్పాటైన ఇండియన్ రేయాన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకు 2.2 కోట్ల ఋణం ఇస్తున్నట్లు రాయబారి పౌర్గాల్ బ్రెక్ ప్రకటించారు.

నేడు ప్రొ॥ గాల్ బ్రెక్ కార్పొరేషన్ వారి మూడవ ఫ్యాక్టరీ భవనానికి పునాదిరాళ్ళోత్సవం జరుపుతూ ప్రసంగిస్తూ ఆసియా దేశాలలో రేయాన్ ఉత్పత్తి శక్తిని రెట్టింపు చేయడానికి, ఒక గుజ్జు మిల్లు నిర్మాణానికి యీ అమెరికా ఋణం వినియోగం కాగలదన్నారు.

ఈ ఋణంమీద 5 3/4 శాతం వడ్డీ ఉంటుంది. 1968 ఏప్రిల్ నుండి 18 వాయిదాల్లో ఈఋణం చెల్లించవలసి వుంటుంది. దేశంలో రేయాన్ దుస్తులు, రేయాన్‌లో తయారయ్యే గ్యాస్ మాటిక్స్, టైర్లు మున్నగు వాటి వాడకం ఎక్కువైనట్లు పౌ॥ గాల్ బ్రెక్ తెలిపారు.

హైదరాబాదులో వ్యవసాయ విశ్వవిద్యాలయం

వచ్చే విద్యాసంవత్సరంలో నెలకొల్పబడగలదని రాష్ట్ర వ్యవసాయమంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఏప్రిల్ 13

వచ్చే విద్యాసంవత్సరము (1964-65)లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇక్కడ యేర్పాటు చేయబడుతుందని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు. రాష్ట్రమంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీన జరిగే నెలకు కమిటీ సమావేశములో వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు పరిశీలించ బడుతుందని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఇది సభలో ప్రవేశ పెట్టబడుతుందని చెప్పారు.

రాష్ట్రములో వ్యవసాయ విశ్వవిద్యాలయము నెలకొల్పుటకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అనుమతి లభించినట్లు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ రాంసుభాగ్ నుంచి వర్తమాన మందిన దన్నారాయన. ప్రజాశాసనసంఘ సభ్యులలో ఒకరైన శ్రీ కుమ్మారాయణి కొందరు అధికారులతో కలసి ఇక్కడకు రానున్నారని, 15, 16 తేదీలలో వారు ఇక్కడ ఉంటారని రాష్ట్ర వ్యవసాయమంత్రి తెలిపారు. నగరానికి సమీపములో ఉన్న ఒక జిల్లాకు చెందిన పంచాయతీసమితికి వెళ్ళి శ్రీ కుమ్మారాయణి సమితి కార్యకలాపాలను పరిశీలిస్తారు. తమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శక్తి జనరేషన్, ప్రజాశాఖలు పంచాయతీశాఖల సంస్థలు కలుసుకొని ప్రజాశాఖలు పంచాయతీ రాజ్ వ్యవస్థలోనాలను గురించి సంప్రదింపులు జరుపుకొనని రాష్ట్రమంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి వివరించారు.

మూడు ఆఫ్రికా దేశాలలో పర్యటన

ప్రోత్సాహకరంగా వుందని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్, మూడు ఆఫ్రికన్ దేశాలలో 19 రోజుల పర్యటనను ముగించుకొని నేడు రాజధానికి తిరిగివచ్చారు.

డా॥ జాకిర్ హుస్సేన్ ఎథోపియా సుడాన్, అర్యుఅరబ్ రిపబ్లిక్ దేశాలను సందర్శించి ఆయా దేశాలలోని ప్రభుత్వాధినేతలతోను, ప్రభుత్వాధికారులతోను మైత్రీ సంభాషణలు జరిపారు. పాలం విమానాశ్రయములో తమను కలుసుకొన్న పత్రికా ప్రతినిధులతో ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఈ పర్యటన తమకు అనందాన్ని కలిగించినదని సంతృప్తికరమైన అనుభవాన్ని చేకూర్చినట్లు అభిప్రాయాన్ని వెల్లడించారు. తాము వెళ్ళిన ప్రదేశాలలోని ప్రజలు చూపిన ఆదరాభిమానాలను ముగ్ధులమయ్యామన్నారు. అర్యుఅరబ్ రిపబ్లిక్‌లోని అస్వాన్ డాం ప్రాజెక్టును తాము సందర్శించామని అది అందరిని ఆకర్షించే స్థితిలో ఆ ప్రాజెక్టు ఉండగలదన్నభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం అనుకొన్న గడువుకుముందే పూర్తిఅగలదన్నారు. వివిధరంగాలలో అభివృద్ధిని సాధించుటకై భారతదేశంచేస్తున్నకృషికి సహకరించుటకు సహకరించుటకు తాము [illegible] ప్రజలు తమ సందర్శనను వెల్లడించారని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ చెప్పారు.

మరికొన్ని ఆఫ్రికాలలో వున్న మైత్రీ సంబంధాలను మెరుగుపరుచుటకై భారతప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకోగలదని ఆశిస్తున్నామన్నారాయన.

ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ యిక్కడకు రాగానే అయనకు స్వాగతమిచ్చిన ప్రముఖులలో రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ మతి పరియోలట్ అల్వా, కేంద్రమంత్రులు ఇందిరాగాంధీ, శ్రీ కె. డి. మాలవ్యా, ఆంధ్రప్రదేశ్, యు.ఎన్.ఆర్. సుడాన్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు కలసి.

1వ ఆలీనబ్రీ పెకింగ్ ప్రయాణం

వెళ్తూ మాస్కోలో, తిరిగివస్తూ న్యూఢిల్లీలో మకాం

కైరో, ఏప్రిల్ 13

చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి సంబంధించిన కొలంబో ప్రతిపాదనలను గురించి చైనా వాయకులతో సంప్రదింపులకు అర్యుఅరబ్ రిపబ్లిక్ ప్రధానిఅలీనబ్రీ ఏప్రిల్ 19న పెకింగ్ వెళ్తారు.

అలీనబ్రీ తనచర్చల్లో ఇండియా పక్షాన కొలంబో ప్రతిపాదనల్ని మొత్తంగా చైనా ఆమోదించడానికి కృతనిశ్చయంతో ప్రయత్నిస్తాడని అభిజ్ఞ వర్గాలవారంటున్నారు.

అలీనబ్రీ పెకింగ్‌కు వెళ్తూ మాస్కోలో ఒకరోజు మకాంచేస్తాడు. పెకింగ్ నుండి తిరిగివస్తూ ఏప్రిల్ 26న న్యూఢిల్లీలో ఆగుతాడు.

పర్యటించిన ఆ దేశాల ప్రజలు తమ సందర్శనను వెల్లడించారని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ చెప్పారు.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ఎల్లారెడ్డి తాలుక కుమ్మరి గల్లిలో గల ఇల్లు నెం. 8-1-81 గల దానిని మరియు దాని ప్రక్కనగల ఖాళీ స్థలమును నా సోదరుడైన ఆకుల విఠల్ విక్రయించుటకు ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది. అట్టి యిల్లు స్థలం నా పేర రిజిస్టరై అయి ఖబుజానాదే వున్నది కనుక యెవ్వరూ కొనగూడదు. ఒక వేళ యెవరైన కొనినచో కలుగు నష్టములకు తాము బాధ్యులు కాగలరు.

ఇట్లు
ఆకుల రాములు
ఎల్లారెడ్డి, తాలుక
నిజామాబాద్-జిల్లా.

రాష్ట్ర ప్రయివేటు టీచర్ల సభలు

వచ్చేనెలలో విజయవాడలో జరుపుటకు రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 18

ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఎలిమెంటరీ ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశము తెనాలి శాఖాకార్యాలయ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘమూపోవడమును పునరుద్ధరించుకొని సంఘపురోభివృద్ధికై తెనాలి పట్టణములో భారత పాఠశాల మహాజనాలలో శ్రీ లక్ష్మీపరము వీరభద్రరావుగారి అధ్యక్షతన యీ నెల 7వ సమావేశమై ఈ క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించవైనది.

ఈ నూతన్యవరిహార్దులలో వైనారాదనులతో నిరోచితముగా పోరాడి నీకస్వర్గ మొందిన మన భారత అమరవీరులకు జోహార్లర్పిస్తూ వారి ఆత్మశాంతి కొరకు రెండు నిముషములు మౌనము వహించారు.

ఆంధ్ర ప్రభుత్వము నుండి వివిధ డి-ఇ-ఓ-లకు వచ్చిన ఆర్డర్లను పునస్కరించుకొని, దానికి సమాధానము కేంద్ర రాష్ట్ర విద్యామాత్యులు, విద్యా వైశ్యేర్లకు మన్నా, రాష్ట్రములోని వివిధ జిల్లాలలోని డి-ఇ-ఓ-లకు వెంటనే పంపుటకు సిద్ధముగనున్న మెమోరాండమును పత్రికా ఏకగ్రీవముగా ఆమోదించారు.

హైస్కూళ్ళ ఉపాధ్యాయులు ప్రయివేటు ట్యూషన్స్ చెప్పడము తీవ్రముగా ఖండించుట, జట్టి విధానమును అరికట్టుటకు ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

ప్రభుత్వ పాఠ్యగ్రంథములకు పరిశ్రమనకు అందచేయుచూ, తెలుగు బాచకములలోని కొన్ని పద్యములను మాత్రము విద్యార్థులకు కంఠస్థము చేయు ఏర్పాటును ప్రభుత్వము తొలగవలెనని కోరుతూ తీర్మానించడమైనది.

పూర్వవిద్యావిధాన ప్రకారముగా 2, 3 ఫారములకు గూడ ప్రవేశ పరీక్షలు తీసి యుండవలెనని ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఉపాధ్యాయ ద్వితీయ మహాసభలు రాష్ట్ర విద్యాశాఖ అమాత్యుల ఆధ్వర్యములో ఈ సంవత్సరము మే నెలలో విజయవాడలో జరుపుకొనుటకు తీర్మానించడమైనది.

మాస్కోలో ప్రపంచ మహిళా సభ

సన్నాహక సంఘమేర్పాటు

మాస్కో, ఏప్రిల్ 18

జూన్ 24 నుండి 29 వరకూ మాస్కోలో జరుగనున్న ప్రపంచ మహిళాసభ సన్నాహాలకు తోడ్పడేందుకు సోవియట్ దేశంలో 60 మంది సభ్యులతో కూడిన ఒక సంఘం ఏర్పాటయింది. దీనికి వివా సోబోలా అధ్యక్షురాలు- ఇందులో నీనా కృష్ణేవా, ఎకతెరినా ప్రుత్సేవా, లదయిత్రి జాందా వానిలెవ్ స్కయా, రైసా గన సదెజ్దా త్గ్లాదా, వర్తకి ఓల్గా లెవెన్ స్కయా తదితరులు సభ్యులుగా వున్నారు.

ఆటోమాటిక్ పైలట్

మాస్కో, ఏప్రిల్ 18

విమానం జారుతటదే నేలకు దిగడానికి ఒక కొత్తయంత్ర సాధనము పరీక్షించబడింది. 400 మీటర్ల ఎత్తున వున్నప్పుడు యీ సాధనాన్ని పని చేయించడం మొదలుపెడితే విమానం దానంతటదే ఏమాత్రాశ్రయములో భద్రముగా దిగుతుంది. చివరకి 3 మీటర్ల ఎత్తునుండే విమానచోదకుడు విమానాన్ని అదుపులో పెడతాడు. ఈ సాధనంవల్ల విమానాలు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా సానేలకు దిగగలవు.

శ్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే 24 గంటలలో శరీరము వళించిన శరీరము తిరిగి తమ పూర్వోన్న శరీరము సంపాందవలె నన్న డా॥ రాజాగారితో కలసి సంప్రదించి సంతృప్తి, ఆరోగ్యం పొందండి. జ్యాతి సాధారణముల్లో వచ్చినవారికి పురుషత్వానికి ప్రత్యేక గ్యారంటీ చిత్తు పొందండి. పిల్లలకు అవు శక్తి పొందండి. పరముల అలహీనత ఇవి డా॥ శ్రీలకు బహుమతి పంపిణీ అనేక బాధలు జబ్బులు డా॥ రానా శ్రద్ధతో పరిశీలించగలరు.

వేళలు:- ఉ॥ గం॥ 8 నుండి 1, సా॥ 4 నుండి 9-30.

రానా మెడికల్ హాల్

బి.యం.సి.ఎ. బస్ స్టాండ్ ఎదుట, బాలాయజగూడ, హైదరాబాద్.

గోలకొండ సం॥ చైత్ర బ॥ పంచమి ప॥ 5-51 జ్యేష్ఠ సా॥ 4-52 రా॥ 1-88 మొ॥ 8-17 వరకు (శాలివాహన శకము : 24-1-1886) 14-4-1968 ఆదివారము

గోలకృత్ సం॥ చైత్ర బ॥ షష్ఠి రా॥ 7-20 మూల రా॥ 6-56 సా॥ 5-12 మొ॥ 6-56 వరకు తె॥ 5-8 మొ॥ (శాలివాహన శకము : 25-1-1896) 16-4-1968 సోమవారం

"మఱియు నిత్తెఱంగు మనసున నెలసిన వినుత మోక్షలక్ష్మి విభుతఁ గాంచు నిట్టి తెరువు సూప నెవ్వరి కలవి నారాయణునకు గాక యమల చరిత."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14 ఏప్రిల్ 1968

ఆదివారము

ఉత్తమ చిత్రాల అవసరం

—(o)—

రెండు రోజుల క్రిందట బొంబాయినగరంలో ఫిలిం పరిశ్రమకు సంబంధించిన ఒక సమావేశము జరిగినది. ఈసమావేశములో సినిమా ప్రొడ్యూసర్లు, దర్శకులు, సెన్సార్ కమిటీల సభ్యులు, ప్రాంతీయ, కేంద్ర సినిమా అవార్డుల ఎన్నిక సంస్థలసభ్యులు పాల్గొన్నారు. వీరందరిని ఉద్దేశించు మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పిన మాటలు జాగ్రత్తగా గమనించదగినవి: "ఉత్తమ చిత్రాల నిర్మాణంలో మన మందరం ఆసక్తిని కలిగి యున్నాము. ఉత్తమ చిత్రాల నిర్మాణంకొరకు యిదివరకు తగిన సంతృప్తి జరిగినప్పటికిని యింకను అభివృద్ధి జరుగడానికి అవకాశమున్నది." శ్రేష్ఠమైన, నాణ్యమైన చిత్రాలను నిర్మించడానికి వీలయినంతవరకు పాటుబడాలని, ప్రయత్నించాలని గోపాలరెడ్డిగారు బొంబాయి సినిమా పరిశ్రమ వారి సమావేశంలో హితబోధ చేసినారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఫిలిం ఫెడరేషన్‌వారు సెన్సార్లను నిర్వహించవలెననినూడ కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిగారు సూచించినారు. బొంబాయి సినిమా పరిశ్రమ వారి సమావేశంలో గోపాలరెడ్డిగారు చెప్పిన యీ మాటలను, సూచనలను కలకత్తా, మద్రాసు తదితర సినిమా రంగాలవారును శ్రద్ధతో పరిశీలించి, అనుసరించవలసియున్నది. ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వారికి గోపాలరెడ్డిగారు సకాలములో సమంజసమైన హితవును చెప్పినారని మాఅభిప్రాయము.

ఇటీవల ప్రకటితమైన ప్రభుత్వ ఫిలిం అవార్డుల ఫలితాలను పరిశీలించినపుడు ఉత్తమ చిత్రాల నిర్మాణముకొరకు కేంద్ర సమాచార, ప్రసారశాఖా మాత్యులు బొంబాయిలో చేసిన ఉద్బోధ యెంతో విలువైనదని, ఫిలిం పరిశ్రమ వారికి అవశ్యము అనుసరణీయమైనదని మనకు తెలిసి రాగలదు. ఈసారి రాష్ట్రపతి బహూకరించే అవార్డుల ఉత్సవాన్ని బహిష్కరించదలచుకొన్నారట. ఇది యెంతవరకు జరపిన తెలి[illegible]

త్సవాల హడావుడిలో, ఆర్భాటములో. పరస్పర శ్లాఘన పటాటోపములో మనకున్న అత్యుత్సాహాన్ని సరియైన దారులకు మళ్ళించి చో నిశ్చయముగా ఉత్తమ తెలుగు చిత్రాలు నిర్మించబడగలవు. మరొకమారు బొంబాయి సమావేశంలో గోపాలరెడ్డిగారు చెప్పిన మాటలను మేము మన ఫిలిం పరిశ్రమ వారికి జ్ఞాపకం చేస్తున్నాము.

హోంగార్డుల ప్రారంభోత్సవం

వరంగల్ కలెక్టరుచే

వరంగల్, ఏప్రిల్ 18

వరంగల్ పట్టణంలో ఏర్పాటు చేయబడ్డ హోంగార్డుల దళానికి వరంగలు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ఈనెల 11వ ప్రారంభోత్సవంచేస్తూ ఈ దళాల ప్రాముఖ్యాన్ని వివరించి ఈ జిల్లాలో 2 కంపెనీలు చొప్పున ఏర్పాటు చేయబడగలవన్నారు. ఈ హోంగార్డులుగా శిక్షణపొందవచ్చిన వారికి ప్రమాణస్వీకారం చేయించారాయన. అనంతరం మంటలు చల్లార్చుట రక్షణ, ప్రథమచికిత్స మొదలైనవి ప్రదర్శించబడినవి.

సిథెటిక్ డ్రగ్సు ఫ్యాక్టరీ

నిర్ణీత గడువుకు పూర్తి అయ్యే సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 18

సింథెటిక్ డ్రగ్సుఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన పనులు మరుగుగా సాగుతున్నవి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం నిర్ణీతగడువులోపల పూర్తి అగగలదని భావించబడుచున్నది.

మూడు జెట్ ఇంజన్లుండే విమానం

వేగం పరీక్షలు పూర్తి

లండన్, ఏప్రిల్ 18

మూడు జెట్ ఇంజన్లుండే డిహావిల్లాండ్ ట్రైడెంట్ విమానం వేగం పరీక్షలు ప్రయోగ అవకరంగా పూర్తి అయినవి. 27,000 అడుగుల ఎత్తున మామూలుగా గంటకు 6.6 మైళ్ళు పోతుంది ఈ విమానం ఈ పరీక్షలలో గంటకు 637 మైళ్ళు, 652 మైళ్లు పోయినది.

గ్రామాలకువెళ్ళి కర్తవ్యాన్నినిర్వహించండి

యువజన కాంగ్రెసు కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 18

విజయపురి (నాగార్జున సాగర్ ప్రాజెక్టు) లో యేర్పాటుచేయబడ్డ పల్లెగొండిల్లా యువజన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత బుధవారం బాడు ప్రారంభోత్సవం చేశారు- రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ సందర్భంలో ప్రసంగిస్తూ సోషలిస్టు సమాజ నిర్మాణానికై జరిగే కృషికి ప్రజలసహకారం లభించవలయుటకు దేశప్రజలను దారిద్ర్యము నుంచి విముక్తి చేయుటకై నిర్దేశించిన కార్యక్రమం అమలు జరుపుట మొదలైన వాటిని నిర్వహించే గురుతర కార్యక్రమాలమీద వున్నదన్నారు- దేశమును ప్రగతిపథాన పురోగమింపచేయుటకై ఉద్దేశించబడ్డ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో యెదురయ్యే సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు అనువైన మార్గాలను అన్వేషించుటకు యువజన శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

పృథక్రాత్మకమైన సూచనలతో కూడిన నిర్మాణ కార్యక్రమం యువజన కాంగ్రెసు కార్యకర్తలకు అందచేయుటకై ప్రతి జిల్లాలోను యీనాడిరి శిక్షణ శిబిరాలు యేర్పాటు చేస్తే బాగుంటుందన్నారు- దేశ స్వాతంత్ర్యానికి ముందు మనము దేశ రాజకీయ స్వాతంత్ర్యంకొరకు ఆందోళన జరిపామని యిప్పుడు ఆర్థిక పరిస్థితులు చక్కబరచుకొనేందుకు కృషి చేయాలన్న లక్ష్యంతో దాని కనుగుణ్యముగా పథకాలను రూపొందించుకోవటము జరుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు.

దేశ దారిద్ర్యాన్ని నిర్మూలించుటకై దీక్ష బూనవలసినదని యువకులకు విజ్ఞప్తి చేశారాయన. [illegible] లాభము ఇష్టమిత్రగోష్ఠి సాధ్యాధ్యాపరణము 19 ఇంధుదర 1 పాటి [illegible] యువజన కాంగ్రెసు కార్యకర్తలకు హితవు చెప్పారు- శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ అధ్యక్ష ప్రసంగములో గ్రామాలకు వెళ్ళి సహకార సంస్థల ద్వారా వారికి సహాయపడవలసిందని యువజన కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. గోవర్ధనరెడ్డి మాట్లాడుటా శిబిరములో శిక్షణహొందుటకు అన్ని వందాయతీ సమితుల నుంచి యువకులు వచ్చారని వీరికి శిబిరంలో 4 రోజుల పాటు శిక్షణ యివ్వబడుచుందని చెప్పారు.

జిల్లా యువజన కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి వందన సమర్పణ చేశారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ వి. మల్లారెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, డా॥ కె.ఎల్. రావు ఎం- పి- క్యాంపు ప్రిన్సిపాల్ శ్రీ పెద్దిరెడ్డి, తిమ్మారెడ్డి ప్రభృతులు కలరు.

ఆంధ్రసారస్వత పరిషత్తు

జోగిపేట శాఖ కార్యవర్గం

(సూ. వి.)

జోగిపేట, ఏప్రిల్ 18

జోగిపేటలో ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖ సమావేశము శ్రీ దేవి ప్రసాదు సంచాలకుల సమక్షమునజరిగి ఈ దిగువ కార్యవర్గమును ఎన్నుకొనిరి:

అధ్యక్షులు శ్రీ సుటం నిధివీరయ్య కార్యదర్శి శ్రీ ఎం. రంగకృష్ణమూర్తి కోశాధ్యక్షులు, వ్యవస్థాపకులు శ్రీ వి. చెన్నప్ప, ప్రతినిధి శ్రీ సుటం నిధివీరయ్య శ్రీ ఎం. రంగకృష్ణమూర్తి కార్యదర్శులు. సభ్యులు శ్రీయుతులు సంగమేశ్వర్-సంగ్యం, బండారుగాలయ్య నిరికెల ఆత్మరామశాస్త్రి, వి. యస్. పట్వారి.

రక్షణనిధికి నిజాంసుగర్స్

సెల్లింగ్ యేజెంట్ల విరాళం

హైదరాబాదు, ఏప్రిల్ 18

నిజాం సుగర్ ఫ్యాక్టరీ దండి సెల్లింగ్ ఏజెంట్లు, ట్రాన్సుపోర్టు కంట్రాక్టర్లు సంయుక్తంగా రు. 3,094లు మొత్తమును రక్షణనిధికి విరాళముగా యిచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షుడు కర్నూలుకు రాక

రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం

కర్నూలు, ఏప్రిల్ 18

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య హైదరాబాదు నుండి కర్నూలు పట్టణానికి యీనెల 11వ తేదీ తెల్లవారుజామున 8.30 గంటలకు రాగానే రైల్వేస్టేషనులో ఘనమయిన స్వాగతమివ్వబడినది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాతాది రామయ్య, కె- వి- సరవప్ప (ఎం- ఎల్- ఎ) కాలూరు మండల కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు, యువజన కాంగ్రెసు కార్యకర్తలు, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కార్మికులు, హోటల్ కార్మికులు తోడు మూడు రేడియోజర్వర్గ కాంగ్రెసు కార్యకర్తలు, యింకా తదితరు పేద ప్రజలు పూలమాలలతో, "శ్రీ సంజీవయ్య జిందాబాద్" అనే నినాదాలతో స్వాగతము తెల్పారు.

తత్కాల ప్రభుత్వ అధికార గృహం దగ్గర తన నియోజక వర్గ ప్రజల కేమాలను గురించి, కాంగ్రెసు కార్యక్రమాలను గురించి ప్రజలు తెచ్చిన వాటిని సావధానముగా విన్నారు.

శ్రీ సంజీవయ్య గౌరవార్థమయి శ్రీ కె. వి- నరవప్ప గృహములో యేర్పాటుచేసిన అల్పాహార విందుకు పాల్గొన- వెంటనే బస్సేలు నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడు తెల్పారు- (స్వ- వి)

గోవా శాసనసభ

మంత్రిమండలి

డిసెంబర్ 19న ప్రారంభోత్సవానికి అవకాశం

పాంజిమ్, ఏప్రిల్ 18

గోవాకు పూర్వపరిపాలనే శాసనసభ మరియు మంత్రిమండలికి డిసెంబర్ 19వ తేదీన ప్రారంభోత్సవము జరుగగలదు. 1964 జనవరి 31వ తేదీన గోవా విముక్తి ద్వితీయ వార్షికోత్సవము జరుగుతుంది. ఈసమావేశాన్ని గోవా డామన్ దయ్యూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు పురుషోత్తమ్ కాకోడర్ తెలిపారు.

గోవా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధివర్గం ఈమధ్య ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రిని కలసింది. అప్పుడు గోవా శాసన సభ సభ్యుల సంఖ్యను ముప్పదికి అదనపరుపబడాలని కోరబడినది.

క్రీడలలో జాతి విద్వేషం

మాస్కో, ఏప్రిల్ 18

ఒక్కడకీ నాఫ్రికా రిపబ్లిక్‌లోనే యూరోపియన్ జట్టు తన క్రీడా కారులు శ్వేతజాతీయులతో కలసి పోటీలలో పాల్గొనరాదని అధికారయుతంగా నిషేధించింది- అయితే రాబోవు దక్షిణాఫ్రికన్ ఛాంపియన్ షిప్ పోటీలకు అన్నిజాతుల క్రీడాకారుల పేర్లూ సమోరు చేయబడ్డాయి-ఇంతే జాతివిద్వేషము తమ పథకాన్ని మార్చుకున్నారా! లేదు- శ్వేతజాతి క్రీడాకారులు తక్కిన వారికంటే 30 నిముషాలు ముందు ప్రారంభిస్తారు- మే 19న ఎథెన్స్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు ఇట్టుమన్నా అంతర్జాతీయ పోటీలకు జరుగుతాయి కనుక బలమైన ఇట్టు కోపం అందరిని పాల్గొనా నిస్తున్నారు. వారి మళ్ళీ అందులో యీ జాతి వివక్షత.

మునిసిపల్ కార్యాలయ భవన శంకుస్థాపన

సంగారెడ్డిలో రాష్ట్ర ఆర్థిక మంత్రిచే

సంగారెడ్డి, ఏప్రిల్ 18

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా ఈనెల 19వ యిక్కడకు వచ్చి సంగారెడ్డి తాలూకాలోని పరిసర గ్రామాలకు చెందిన రైతులకు రూ- 9 లక్షలు విలువచేయు రక్షణకాండ్లను అందజేశారు- స్థానిక పురపాలక సంఘ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారాయన. ఈ సందర్భములో జరిగిన సభలో పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆగమయ్య ఆర్థిక మంత్రికి స్వాగతం చెప్పారు- శ్రీ వి- రామచంద్రారెడ్డి ఎం- ఎల్- ఏ, మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జగన్నారెడ్డి, మెదక్ కలెక్టర్ శ్రీ శాస్త్రి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి- పాటిల్, ప్రభృతులు సభలో ప్రసంగించారు. ఇదేరోజున జరిగిన సంగారెడ్డి పని తాలూకా మండలి తృతీయ వార్షికోత్సవానికి రాష్ట్ర ఆర్థికమంత్రి సతీమణి శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి వి. శాంతారెడ్డి సంస్థ వార్షిక నివేదికను చదివారు పనిచేసే మండలి వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి బహుమతిప్రదానం చేశారు. మండలి కార్యదర్శిని శ్రీమతి యూ పద్మ వందన సమర్పణ చేశారు- (స్వ-వి-)

పెద్ద స్టీమ్‌టర్బయిన్ల డిజైన్లు

లెనిన్‌గ్రాడ్, ఏప్రిల్ 18

సోవియట్ దేశంలో 1,500,000 కిలోవాట్ల స్టీమ్ టర్బయిన్ మరియు డిజైన్ చెయ్యడం గురించి పరిశోధనా కృషి ప్రారంభమైంది. 500,000 కిలోవాట్ల టర్బయిన్ల నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 1,000,000 కిలోవాట్ల టర్బయిన్లు డిజైను చేయబడుతున్నాయి-రాబోవు 20 ఏళ్ళలో నిర్మించబడనున్న 640 విద్యుత్ కేంద్రాలలో అత్యంత పెద్ద వాటికోసం యీ టర్బయిన్లు తయారవుతున్నాయి.

మన దేశంలో చైనా నిర్బంధితుల గురించిననిజానిజాలు

పెకింగ్ రేడియో. పెకింగ్ పత్రికలు మినహా ఇంకా వార్తలు తెలుసుకోడానికి వేరే ఆధారం లేనివారికి, భారతదేశంలో చైనానిర్బంధితులను అమానుషంగా హింసిస్తున్నారు అని అబద్ధాలు చెప్తున్నారు. ఈ ప్రచార పాధవాల పెడబొబ్బలు యదార్థం మనూ అని నచ్చ చెప్పడంకోసం, భారత ప్రభుత్వానికి చైనా దమనకు పైగా నిరవధికతాలు పంపింది-

భారతదేశంలో పేలాది చైనా దేశస్థులను నిర్బంధంలో పెట్టారనీ, హిట్లర్ నిర్బంధ శిబిరాలవంటివి, ఈ దేశంలో పెద్దపెద్ద శిబిరాలు నెలకొల్పారనీ, పాపం వీరందరినీ అమానుషంగా హింసిస్తున్నారనీ చెప్పి, ప్రపంచాన్ని మిస్లిడాలనైనా చైనా కాగ్రహము కాని యదార్థమేమిటో ప్రపంచానికి తెలుసు. భారతదేశంలో 15 వేల మందికైనా చైనా జాతీయులు ఉన్నారు-వీరిలో పడోపకు, అంటే సుమారు రెండు వేలమందిని నిర్బంధంలోకి తీసుకున్నారు. అట్టివారు 3 నవ చైనా విశ్వాసఘాతకపు బుద్ధితో దాడిచేసిన తరువాతనే వీరిని నిర్బంధంలోకి తీసుకోవడం జరిగింది. ఉద్రవం ఎదురైనప్పుడు ఇలాటి వర్గ తీసుకోవడం ప్రభుత్వం ఊరుకుంటుంది!

యుద్ధభేరీల గురించి తెలిసినవారికి 1949 లో పదుప్పుకున్న అంతర్జాతీయ నిబంధనావళిని పాటించే భారత ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. చైనా భారతదేశాలు రెండూ, ఈ నిబంధనావళిని ఆమోదించి సంతకాలు చేసినవే.

యుద్ధం చేస్తున్న దేశాలు, నిర్బంధితులను పరిగా రక్షించాలనీ ఉచితముగా వారిని పోషించి, వారికి సకల వైద్య సదుపాయాలూ అందచెయ్యాలనీ, 81వ నిబంధన విధించింది. వారిని నిర్బంధంలో ఉంచిన ప్రదేశం మురికిగా ఉండరాదు, ఆరోగ్య జీవనానికి అనుకూలముగా ఉండాలి. నివసించడానికి ఆ శిబిరంలోనే ఇళ్ళు ఏర్పాటుచెయ్యాలి. అని 85వ నిబంధన ఆదేశించింది. వారి సొంత వస్తుసామగ్రిని కూడా తెచ్చుకోనివ్వాలని 97వ నిబంధన. స్వదేశం వెళ్లిపోవాలని కోరేవారిని-దేశభద్రతకు ముప్పు కుండా వుంటే వెళ్లిపోనివ్వాలి.

ఈ నిబంధనల ప్రకారమే, స్వదేశం వెళ్ళిపోడల్చుకున్న వారికి అనుమతిస్తామని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మార్చి 8వ తేదీన ప్రకటించారు.

తెనీవా నిబంధనల ప్రకారం, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ పక్షాన ప్రతినిధి శిబిరానికి వెళ్ళి నిర్బంధితులను చూడ్డానికి భారతదేశం అనుమతి కల్పించింది. శ్రీ అండ్రీ-డ్యురాండ్ అనే ప్రతినిధి వెళ్ళి చూసాడు. అక్కడి పరిస్థితులన్నీ తృప్తికరంగా వున్నట్లు తెలియజేశారు-ఈ శిబిరం పదుపాయంగా చక్కని స్థలంలో వుందనీ, ఎర్రధారులు మంచిగా, విశాలమైన ఇళ్ళలో ఉన్నారనీ, ఆరోగ్యకరమైనదనీ, మంచినీటి వసతి అన్నీ ఉన్నాయనీ తెల్పారాయన. ఆ ప్రదేశం అంతా పరిశుభ్రంగా వుందన్నారు.

ప్రతి నిర్బంధితుడికీ రోజూ 15 బౌన్సుల బియ్యం, ఆరు బౌన్సుల కూరగాయలు, ఆరు బౌన్సుల నూనెం, పాలుగు బౌన్సులు గోధుమ, రెండు బౌన్సులు పప్పులు, అర్ధబౌన్సు పంచదార, అర్ధబౌన్సు టీ, ఒక బౌన్సు పాలు, ముప్పావు బౌన్సు వంటనూనె ఇస్తున్నారు. ఇవిగాక నెలకి అయిదు రూపాయలు ఇస్తారు పిల్లలకి ఉచితముగా రోజాల ఆర్థలిటరీ పాలు ఉచితముగా ఇస్తున్నారు. నిర్బంధితులు బాగానుంది తమ కుటుంబాలను కూడా రప్పించుకున్నారు-

ఇంత అటు చైనా ప్రభుత్వం చేసే పని పోల్చి చూడండి. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ఎన్నిసార్లు అర్థించినా, అక్కడ నిర్బంధంలో వుంచిన భారతసైనికుల చూడనివ్వలేదు. ఇది తెనీవా నిబంధనాలకి పూర్తిగా విరుద్ధం.

